"తమరు తెలవదమ్మా! పిల్లో! పెద్దన్నా! ఇది వాళ్ల వోళ్ల, మందుల వోళ్ల నమ్మలేనే రోగం గాదమ్మా! దీనికి మంత్రగాడి సేత దిగుడుమందు ఎట్టించాల! తాయెదు ఇట్టించాల! మరి పెదమం ముందిమ్ము. ఆకిసేతల ఆయుదొందలు రొక్కం ఎట్టాల! దిగుడుమందు కోడినియ్యాల నేకుంటే ఆడు ఈబూది గూడ ఇదల్సడు".

"ఏటిసెయ్యడానికీ కరసెరనాలాడత నేదు! నా బొట్టిడు ఇగటాలకి గూడ ఎవురి జోలికీ ఎల్లడు! ఎవురి ఊసూ బోడు! ఆడేటో, ఆడి సదువేటో నూను కునేవోడు. అట్టాంటోడికి సేతబడి - 



# ట్రేడ్ సీక్రెట్

రావి-ఎన్-అవధాని

పెయోగం, సేసినారు. సిల్లంగి ఎట్టేసినారు! మూడు పొద్దులై ఆడు కూడు ముట్టనేదు. రేతిరి కుడిసెయ్యి వొసెంనేదని ఒటే గోల!" అంది పోలమ్మ ఏడుస్తూ.

"ఛా! ఊరుకో పోలమ్మా! నీ కొడుక్కి ఏమీ కాదు. నీక్కావల్సిన డబ్బు నేనిస్తాను. తీసుకొని వెళ్లి నీ కొడుక్కి బాగు చేయించు! కాని నే చెప్పేది విని కాస్త నిధానంగా ఆలోచించు. వాళ్ళు చెప్పారు వీళ్లు చెప్పారు అన్నది కాదు ముఖ్యం! మూఢ నమ్మకాలు ముందు పుట్టి తరువాత మీరు పుట్టారు! ఈ రోజుల్లో ఇంకా దయ్యాలు, భూతాలు, చేతబడులు, ప్రయోగాలు, చిల్లంగి, మంత్రాలు, తంత్రాలు, తాయెదులు, నీలాంటి గుడ్డి నమ్మకస్తులుండబట్టే..." అని అవంతి ఇంకా ఏదో చెప్పబోయింది. అయితే అంతలో గేటు ముందు ఆటో ఆగడంతో అటు చూస్తూ ఊరుకుంది.

ఆటో దిగి పెట్టె, బేగ్ చెరో చేత్తో పట్టుకొని లోనికి వస్తున్న సునీతను "అదేమిటే బయల్దేరే ముందు ఫోన్ చేస్తానన్నావ్? అంతా బాగున్నారా? అమ్మా, నాన్నా?" అంటూ చెల్లెల్ని కుశల ప్రశ్నలు వేసింది.

పోలమ్మ సునీత చేతిలో సామాన్లు అందుకుని లోనపెట్టి వచ్చింది.

"అమ్మా, నాన్నగారు అంతా బాగున్నారు. నన్ను వెంటనే వెళ్లి డ్యూటీలో జాయిన్ అవమన్నారు. బావగారింకా హైదరాబాదునుంచి రాలేదు కదా! అందుకే ఫోన్ చెయ్యకుండా బయల్దేరాను" అని

"ఏం పోలమ్మా! నీ కొడుకు వెంకటేశు ఎలా ఉన్నాడు? బాగా చదువుతున్నాడా? వాడికి ఈ ఏడు పబ్లిక్ పరీక్ష కదూ!" అంది.

కొడుకు ప్రస్తావన రాగానే పోలమ్మ కళ్లు చెమ్మగిల్లాయి. చీర కొంగుతో కళ్లు ఒత్తుకుంది.

సునీతకు పోలమ్మ ప్రవర్తన అర్థంకాక అక్క వంక చూసింది.

"పోలమ్మ కొడుకు వెంకటేశుకి ఒంట్లో బాగులేదుట. అందుకే అది పాపం వర్రీ అవుతోంది" అంది.

"మరేవండి! ఆడికి ఎవురో "సేతబడి - పెయోగం సేసినారు" అంది దుఃఖం ఆపుకుని.

"అవునా! మరి మంత్రగాడి చేత బాగు చేయించలేదా?"

"ఏమిటే? డాక్టరువైయుండి నువ్వు కూడా మూర్ఖంగా వాళ్ళలా మాట్లాడతావేం?" అంటూ చిరాకు పడింది అవంతి.

సునీత అక్క మాటలేం పట్టించుకోలేదు.

"పోలమ్మా! చేతబడి ఏ స్టేజిలో ఉంది? వెంకటేశు లేచి తిరుగుతున్నాడా?"

"ఏటి దిరగడవండి! మూడు పొద్దులై ఆడు కూడు ముట్టనేదు. రేతిరి కుడిసెయ్యి వొసెం అవనేదని గోలండి!" అంది దిగులుగా.

"అయితే చేతబడి - ప్రయోగం బలంగానే జరిగిందన్నమాట! బాగు చెయ్యడానికి ఎవరికైనా మంత్రగాడికి చూపించావా? ఏం చెప్పాడు?"

"మా బాగార్ల ఎరికన ఎవుడో

మంతరగాడున్నాడని రేతిరి మావందరం ఆడికాడకు బోయినావు. ఇరుగుడెట్టడానికి అయిదొందలు రొక్కం దిగదుడుపు కోడి ఒట్టుకొని యీ పొద్దు మాపిటికి రమ్మన్నాడండి"

"అంత డబ్బు ఇచ్చుకోలేదు కొద్దిగా తగ్గించమని నీ సంగతి తెలిసిన మీ వాళ్ళు వాడికి చెప్పలేదా మరి".

"సెప్పకేవండి! కండె కట్టినోడు కాలం సేసేడు. దిక్కులేని పచ్చి! నాలుగిల్లల్ల పని సేసుకు బతకతన్నాది. గనంగా ఏటిచ్చుకోనేదు" అని సెప్పినారండి.

"ఆడేమో పెద్ద మంతరగాడంట! ఇట్టాంటోటికి ఆడు అయిదేలుకి తక్కువ ఒప్పందం సేసుగోడుట! నామీద కనికరం సూపి అయిదొందల రొక్కం, దిగదుడుపు కోడికి ఒప్పుగున్నాడుటండి! ఇంటికాడ పెంపకం కోడి ఉందండి! రొక్కం నేదండి! అక్కమ్మగోరి కాల్లట్టుగున్నా! నిడివి మీద నెల నెలా సెల్లు కట్టడానికి" అంది.

"డబ్బుకేంలే? ఎవరైనా ఆ మాత్రం సర్దకపోరు. ముందు కుర్రాడి ఆరోగ్యం బాగుపడాలి! చూడు నీ కొడుకుని ఓ పర్యాయం నేను రమ్మన్నానని చెప్పు" అంది సునీత.

"అదేటండి! తవరొచ్చినారని యింటే సాలు ఆడు లగెత్తుక రాడేటండి?" అంది.

అవంతి భర్త మాధవరావు ఆ ఊర్లో డిగ్రీ కాలేజీ ప్రిన్స్‌పాల్. సునీత ఇంటరు అక్కడే చదివింది. తరువాత మెడిసిన్ చదివి గవర్నమెంటు హాస్పటల్లో డాక్టరుగా జాబ్ చేస్తోంది. ఆ ఊరు ట్రాన్స్‌ఫరై వచ్చింది.

పోలమ్మ అవంతి వాళ్ళింట్లో ఎంతోకాలంగా పనిచేస్తోంది. పోలమ్మ భర్త ఎల్లయ్య రిక్షా తొక్కేవాడు. నాలుగేళ్ళక్రితం వాడు చనిపోయాడు. వెంకటేశు వాళ్ల కొడుకు. మంచి తెలివైనవాడు. వాడికి చదువుకోమని ప్రోత్సహించింది సునీత. పోలమ్మ నాలుగు ఇళ్లల్లో పాచిపనులు చేస్తూ కొడుకును చదివిస్తోంది.

సునీత ఇంటర్ చదువుతున్నప్పుడు పోలమ్మ ఉదయం పనికి వస్తూ దాని మూడేళ్ల కొడుకు వెంకటేశుని వెంట తీసుకొని వచ్చేది. వాడు బొద్దుగా, అందంగా ఉండేవాడు.

ఒరోజు సునీత చదువుకుంటుంటే వాడు ఆమెకు ఎదురుగా కూర్చుని ఆమె వంక తదేకంగా చూస్తున్నాడు.

సునీత అది గమనించి ముచ్చటపడి "ఏరా! చదువుకుంటావేంటి?" అంది.

వాడు సంతోషంగా తల ఊపాడు.

సునీత లోనికి వెళ్లి పలకా, బలపం తెచ్చింది. వాడికి తొలుత గణపతి ప్రార్థన, పంచాక్షరి చెప్పింది. పలక మీద "అ, ఆ, ఇ, ఈ" అని నాలుగు అక్షరాలు రాసి వాడికి చెప్పి దిద్దమంది.

వాడు వాటిని పది నిమిషాలు చదువుతూ దిద్ది ఆమె వద్దకు వచ్చి "ఒచ్చేసినాయి" అని చూడకుండా రాసి చదివి చెప్పాడు.

సునీత వాడి చురుకుతనం, తెలివితేటలు మెచ్చుకొని మరో నాలుగు అక్షరాలు రాసి ఇచ్చింది. అవి కూడా వాడు త్వరగా నేర్చుకున్నాడు. వాడు నాలుగురోజుల్లో అక్షరాలు, గుడింతాలు, అంకెలు, పేర్లు వగైరా రాయడం చదవడం నేర్చుకున్నాడు.

వాడికోసం సునీత ఒకటవతరగతి వాచకం కొని తెచ్చింది. వాళ్ల వీధిలో ఉన్న ఎలిమెంటరీ స్కూల్లో వాడిని జాయిన్ చేసింది. వాడి తెలివితేటలకు, జ్ఞాపకశక్తికి వాడి టీచర్లు ఎంతో మెచ్చుకున్నారు.

పోలమ్మ పనిచేసే నాలుగిళ్లవారు రాత్రి మిగిలిన అన్నం నాలుగు పిడచలు వేస్తే అది కొడుకుకి తినిపించి స్కూలుకి పంపేది. తమ పిల్లలకు కురచైన బట్టలు వెంకటేశుకి ఇచ్చేవారు పోలమ్మ పనిచేసే ఇంటివారు. వాడు ప్రతిదినం స్కూల్లో నేర్చుకున్న పాఠాలు సునీతకు చెప్పేవాడు. సెవెన్త్ క్లాసు కామన్ పరీక్షల్లో వాడు జిల్లాలో ఫస్ట్‌ర్యాంకు తెచ్చుకున్నాడు. ఇప్పుడు వాడు టెన్త్ క్లాసు చదువుతున్నాడు. వాడి చదువుకు అవసరమైన ఖర్చు అవంతి ఇస్తోంది.

సునీతకు పాత విషయాలన్నీ జ్ఞాపకానికొచ్చాయి.

"సిన్నమ్మగోరూ తమకి తానానికి నీల్లు ఎట్టినాను" అన్న పోలమ్మ మాటలకు ఈ లోకంలోనికి వచ్చింది.

సునీత స్నానం చేసివచ్చేసరికి పోలమ్మ ఇంటికి వెళ్లి కొడుకుని తీసుకొని వచ్చింది.

"వెంకటేశు ఎంతో నీరసంగా కనిపిస్తున్నాడు.

## సేవించుదము రండి!


దేవాది దేవుని
దివ్య ప్రభావుని
శ్రీ వేంకటేశ్వరుని
సేవించుదము రండి!

"శ్రీనివాసా"యనుచు
చేతులెత్తి మ్రొక్క
చింత తొలగిస్తాడు!
సిరులు కలిగిస్తాడు!!

"ఏడు కొండల వాడా!
తోడు నీవే" యన్నా
అభయమిదే అంటాడు!
అండగా వుంటాడు!!

"గోవింద" యని భక్తి
గొంతెత్తి ప్రార్థింప
అకలంకమైనట్టి
సుఖశాంతులిస్తాడు!

- చిరమన శ్రీనివాసులు



ముఖం వడలిపోయి ఉంది. సునీతను చూసి వాడు నోటితోనే 'నమస్కారం' అన్నాడు కుడిచెయ్యి స్వాధీనములేక.

వాడిని చూడగానే వాడి పరిస్థితి అర్థం చేసుకుంది సునీత.

"ఏం వెంకటేశూ ఎలా ఉన్నావ్? బాగా చదువుతున్నావా?" అంది కేజువల్‌గా.

వాడు పేలవంగా నవ్వి సమాధానమిచ్చాడు..

"రా! లోపల గదిలో కూర్చుందాం!" అని వాడిని తన గదిలోనికి తీసుకుని వెళ్లింది. అవంతి కూడా వెళ్లింది. పోలమ్మ ఇంకో ఇంటి పని మిగిలిపోయింది చేసుకుని వస్తానని వెళ్లిపోయింది.

"వెంకటేశూ నీకు కళ్లు మూతలు పడుతున్నాయి... నిద్రవస్తోంది... ఇప్పుడు నీకు ఒంట్లో ఎలాంటి బాధ లేదు... ఎంతో హాయిగా... తేలికగా ఉంది... నీకాళ్లూ.. చేతులూ స్వాధీనంలో ఉన్నాయి.... నీ కుడి చేయి పైకి ఎత్తు....గుడ్" అలా సజెషన్స్ ఇస్తూ హిప్నటైజ్ చేసి విషయం రాబట్టింది.

వాడు చెప్పిన విషయం - వాళ్ల క్లాసులో నాగరాజు అనే కుర్రాడు ఉన్నాడు. వాడికి చెడు అలవాట్లు, చెడు సాహసాలు ఎక్కువ. తల్లిదండ్రుల అదుపు లేదు వాడికి. వాడి అవసరాలకు కావల్సిన డబ్బు తోటి విద్యార్థుల వద్ద వారి పాకెట్ మనీ నుండి జబర్దస్తీగా వసూలు చేయటం వాడి హాబీ!

ఈ మధ్య వాడి దృష్టి వెంకటేశు మీద పడింది. అమాయకుడైన వెంకటేశుని ఆటపట్టించి ఆనందించాలనే కోరిక కల్గింది వాడికి. వెంకటేశుని స్కూల్లో టీచర్లు మెచ్చుకోవడం, తోటి విద్యార్థులంతా ఎంతో అభిమానంతో చూడడం నాగరాజుకేం నచ్చలేదు".

వాడు ఒకరోజు వెంకటేశుతో "నువ్వు బాగా చదివి పబ్లిక్ పరీక్షల్లో స్కూల్ ఫస్ట్ వద్దామని కలలు కంటున్నావు కదూ! అలా ఎన్నటికీ జరగదు. జరగనీయను. అందుకే నీకు 'చాతబడి' చేయించాను. చేయి కదిపి అక్షరం ముక్క రాయలేవు!" అని బెదిరించాడు.

సునీతకు విషయమంతా అర్థమైంది. వెంకటేశుకి భయం తప్ప మరేవిధమైన డిసీజ్ లేదు. కొందరికి భయం వల్ల కొన్ని అవయవాలు తాత్కాలికంగా పనిచెయ్యవు. వాడికి భయం వల్ల కన్వర్షన్ సిండ్రోమ్ వచ్చింది. అంతేకాని చేతబడి ప్రయోగం కాదు. వాడి భయం పోగొడితే అన్నీ సర్దుకుంటాయి.

"వెంకటేశూ నాగరాజు నిన్ను బెదిరించాడు అంతే... వాడు నీకు చేతబడి చేయించలేదు. వాడేకాదు. అసలు నీకు ఎవరూ ఎప్పుడూ చేతబడి ప్రయోగం లాంటివేం చెయ్యలేరు. ఎవరైనా ప్రయత్నించి చేద్దామనుకుంటే అది వాడే ట్రీట్ గొంతుతుంది. కారణం తెలుసా. నీకు నేను చెప్పినప్పుడు ఎంకాక్షే మహా మంత్రం చెప్పాను. అదే నీకు శివకవచం. జీవితాంతం రక్ష అందువేత ధైర్యంగా ఉండు. అవి సజెషన్స్ ఇస్తూ వాడిని తెలివిలోనికి తెప్పించి గదిలో ట్యూబ్‌లైటు వేసింది సునీత.

వాడు రెండు చేతులతోనూ కళ్లు నులుముకొని సునీత వంక చూసాడు.

"ఒంట్లో ఎలా ఉంది వెంకటేశూ!" అంది సునీత.

"చాలా తేలికగా ఉందండీ! బాగా నిద్రపట్టింది" అన్నాడు కాస్త గిల్టీగా ఫీలయి.

"గుడ్! చాలా ఆకలిగా ఉందా?"

"అవునండి!" అన్నాడు మొహమాటపడుతూ.

అప్పుడే వచ్చిన పోలమ్మ వాడి మాటలకు నివ్వెరపడింది.

"అక్కా మా ఇద్దరికీ టిఫెన్ పెట్టు" అని పోలమ్మా నీ కొడుకు చేతబడి ప్రయోగానికి విరుగుడు చేసెను.."

"అవునమ్మా నాకు ఒంట్లో ఏ బాధ లేదు" అన్నాడు వెంకటేశు. వారి మాటలుక పోలమ్మ సంతోషించింది కాని పూర్తి నమ్మకం కలుగలేదు. ఏమో చెప్పబోయింది.

"పోలమ్మా! నీకు నా మాట మీద నమ్మకం కలుగలేదు. నాకు తెలుసు! అక్కా ఇంట్లో కొబ్బరికాయ ఉందా?" అంది.

"ఉంది! రేపు శనివారం కదా! గుడికి వెళ్దామని నిన్ననే పోలమ్మ చేత తెప్పించాను. కూరగాయల బుట్ట దగ్గర ఉంది! కావాలా?" అంది అవంతి.

"కావాలి అక్కా! తరువాత మరొకటి నీకు తెప్పించి పెడతాను"

"తెస్తానుండు" అంటూ లేవబోయింది.

"తమరు కూకోండమ్మా! నానెల్లి ఒట్టుకొత్తాను" అని పోలమ్మ లోనికి వెళ్లి కొబ్బరికాయ తెచ్చి సునీతకిచ్చింది.

సునీత కొబ్బరికాయ రెండు చేతులతో పట్టుకొని రెండు నిముషాలు కళ్లు మూసుకొని, కొబ్బరికాయ పోలమ్మ చేతికి ఇచ్చింది.

"పోలమ్మా! ఆ కొబ్బరికాయ నీ కొడుక్కి దిగదుడుపు చేసి వెనుతిరిగి చూడకుండా దానిని గేటు బయటకు తీసుకొని వెళ్ళి ఒకే దెబ్బకు పగిలి ముక్కలయ్యేటట్లు నేలకేసి కొట్టు" అంది.

సునీత చెప్పిన విధంగా చేసి కొబ్బరికాయ పగిలిన చోటు చూసి "అమ్మగోరూ!" అంటూ బిగ్గరగా కేక వేసింది.


అవంతి, వెంకటేశు ఆతృతగా వెళ్ళి చూసారు. పగిలిన కొబ్బరికాయ ముక్కల్లో గులాబీ, చామంతి పువ్వు రేకులు కనిపించాయి.

పోలమ్మ పరుగున వెళ్లి సునీత కాళ్లమీద పడి-"పెద్దమ్మగోరూ! వాడొట్టిడికి ఎట్టిన సేతబడికి ఇరుగుడెట్టి ఆడి పేనం గాసేరు!" అంది సంతోషంతో పోలమ్మ.

వాళ్ళు వెళ్లిపోయిన తరువాత అవంతి చెల్లెల్ని మనసారా అభినందించి "అవునూ కొబ్బరికాయలోకి పువ్వులు..."

"అదీ ట్రేడ్ సీక్రెట్!" అంది సునీత నవ్వుతూ.

❋

VIJI PUBS/S G H/1/PD TEL/15/5/02
ADVT